RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
మే : 07 మంగళవారం సంపుటి : 28 సంచిక : 110

# మైకుల సందడి కి మిగిలింది మరో ఐదు రోజులే

- ముమ్మర ప్రచారంలో తలమునకలైన ప్రధాన పార్టీలు
- వార్డు కౌన్సిలర్ల ప్రచారంతో పట్టణంలో హోరెత్తిస్తున్న వైసిపి





(అగ్ని ప్రతినిధి, మార్కాపురం)

2024 సార్వత్రిక ఎన్నికల వేడి మరో ఐదు రోజుల పాటే. ప్రచార హోరుతో గత కొన్ని రోజులుగా పల్లెల్లో, పట్టణాల్లో దూకుడుగా ఉన్న రాజకీయ పక్షాలుమరో ఐదు రోజుల్లో ప్రచారాన్ని ముగించాల్సి ఉంది. తెల్లారింది మొదలు రాత్రి వరకు మైకుల సందడితో మార్మోగిన పట్టణాలు, పల్లెలు ఐదు రోజుల తర్వాత మూగపోవడం తథ్యం. ఈనెల 13న నాలుగో విడత సార్వత్రిక ఎన్నికలు నిర్వహిస్తారు. 11వ తేదీ సాయంత్రం తర్వాత ఎన్నికల ప్రచారానికి బ్రేక్ పడుతుంది. 12వ తేదీ పూర్తిగా పోలింగ్ నిర్వహణ, పోలింగ్ ఓట్ల శాతం పెంచడంపైనే పార్టీలు దృష్టిసారిస్తాయి. 11వ తేదీ రాత్రి 9 గంటలకు ఎలక్షన్ కమిషన్ ఇచ్చే ప్రచార గడువు ముగుస్తుండడంతో ఉన్న ఐదు రోజుల్లో ప్రచార హోరు రెట్టింపు చేసేందుకు ప్రధాన రాజకీయ పక్షాలు ఇప్పటికే పతక రచన చేశాయి. మార్కాపురం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ఎన్నికల కూత కన్నా ముందే ప్రచారం ప్రారంభించింది. ఇంటింటికి మీ కందుల పేరుతో ఆ పార్టీ నాయకుడు కందుల నారాయణరెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు నియోజకవర్గంలోని అనేక ప్రాంతాల్లో సుడిగాలి ప్రకటన చేశారు. అభ్యర్థిత్వం ప్రకటించిన తర్వాత కందుల నారాయణరెడ్డి, ఆయన సతీమణి వసంతమ్మ, కుమారుడు విగ్నేష్ రెడ్డి, తమ్ముడు కుమారుడు రోహిత్ రెడ్డి లు నాలుగు గ్రూపులుగా విడిపోయి ఎన్నికల ప్రచారానికి రక్తికట్టించారు. రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నియోజకవర్గంలో రెండుసార్లు పర్యటించడం ఆ పార్టీకి అదనపు బలం. నామినేషన్ కార్యక్రమం అట్టహాసంగా సాగడం మరో బలం.

అయితే పలు పర్యాయాలు గెలిపించకపోతే చావే శరణ్యం అంటూ కందుల నారాయణ రెడ్డి చేసిన వ్యాఖ్యలు మిశ్రమ స్పందనలు ఇచ్చాయి. చాలామంది ఆ మాటల వల్ల నష్టం తప్ప, లాభం లేదు అంటూ పెదవివిరిచారు. ఓడిపోతున్నాం కాబట్టి గెలిపించకపోతే చస్తా అంటూ బెదిరిస్తున్నారని అర్థమవుతుంది అనేది టిడిపి నాయకుల ఆవేదన. మొత్తానికి ముమ్మర ప్రచారంతో ముప్పేట దాడి చేసిన టిడిపి, మరో ఐదు రోజులు ఎడతెరిపి లేకుండా ప్రచార కార్యక్రమం చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. ఇక అధికారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కాస్తా ఆలస్యంగానే ప్రచార రంగంలోకి దిగింది. ఎప్పుడొచ్చాం కాదన్నా బుల్లెట్ దిగిందా లేదా అన్నట్లు ప్రచారాన్ని ఒక్కసారిగాహైప్ చేసి నియోజకవర్గంలో అణువణువునా, అన్ని ప్రాంతాల్లో అన్నా రాంబాబు పాట హల్చల్ చేసింది. ఎవడ్రా ఆపేది అన్నా రాంబాబు ను అంటూ సాగిన ఆ పాట జనాల పెదవులపై నృత్యం చేస్తుంది. జెండలు జతకట్టడం మీ ఎజెండా.,, జనం గుండెల్లో గుడి కట్టడమే మా ఎజెండా అంటూ జగన్మోహన్ రెడ్డి పాట పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు బాగా కిక్కిస్తుందనే విషయం స్పష్టం అవుతుంది. పాటల రూపంలో చేసిన ప్రచారంలో టిడిపి కన్నా వైసీపీకి ఎక్కువ మార్కులు వేయవచ్చు. ఎన్నికల ప్రచారంలో కందుల నారాయణరెడ్డి.., గెలిపించకపోతే చస్తానంటున్న ధోరణికి, నా మీద నమ్మకం ఉంటేనే, పక్కనే ఉన్న గిద్దలూరు నియోజకవర్గంలో నా గురించి విచారించుకొని నాకు ఓటు వేయండి, ఓటు వేయమని చెప్పండి,నా పట్ల విశ్వాసం లేకపోతే మీరు వేయవద్దు, మీ పక్కింటి వాళ్ళతో కూడా వేయనీయ వద్దంటూ నిబ్బరంగా ఓట్ అడిగిన నాయకుడిగా అన్నా రాంబాబు నియోజకవర్గంలో గుర్తుండి పోతారు. ఇలా ప్రచారంలోనే పదనిసలు స్పష్టంగా కనిపిస్తుండడం విశేషం. ఇరు పార్టీలలో నాయకుల మధ్య కాస్తా ఐక్యత లోపించినప్పటికీ, మార్కాపురం పట్టణంలో ఒక్కసారిగా కౌన్సిలర్లు వారి వారి పరిధిలో ప్రచారాన్ని ముమ్మరం చేయడంతో పట్టణంలో వైసిపి ప్రచారం టాప్ లెవెల్ కి వెళ్ళింది. పార్టీల నుండి తమ పార్టీలోకి చేర్చుకునే విషయంలో టిడిపిదే పై చేయిగా కనిపిస్తుంది. అయితే ఇక్కడ 2019 ఎన్నికల్లో ఎవరైతే టిడిపిలో ఉండి ఆ తర్వాత క్రమంలో వైసీపీలో చేరారో, వారే తిరిగి వస్తుండడం కూడా గమనించాల్సిన విషయం. ఇక వైసిపి నాయకులు కూడా పలు ప్రాంతాల్లో,టిడిపి నాయకుల్ని ఇతర పార్టీల నాయకుల్ని వైసిపిలో చేర్చుకోవడం గమనించొచ్చు. ఇలా ఆయారాంలు,గయారాంలు ఇరుపార్టీలలో ఉన్నప్పటికీ, టిడిపి తన పాత బలాన్ని చేకూర్చు కోవడంలో కాస్తా విజయం సాధించిందని చెప్పవచ్చు. అయితే విమర్శకులు మాత్రం ఆ బలంతో గెలుపు కష్టం అంటున్నది గమనించాల్సిన విషయం. సర్వేలు ఎంతవరకు నిజం,

2లో

## కందుల ఆధ్వర్యంలో తెదేపా లో పలువురు చేరిక

- ఆర్యవైశ్య నాయకుడు బాలుడు కూడా





2లో

## గిద్దలూరు వైసీపీలోకి కొనసాగుతున్న వలసల పర్వం

- నరవ బయనపల్లెకు చెందిన 30 కుటుంబాలు టీడీపీకి గుడ్ బై
- వెంకటాపురం లో టీడీపీ ని వీడిన 50 ఎస్టీ కుటుంబాలు





అగ్ని న్యూస్,గిద్దలూరు: మండలంలోని నరవ బయనపల్లి గ్రామానికి చెందిన దాదాపు 30 కుటుంబాలు గిద్దలూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డి సమక్షంలో టీడీపీకి గుడ్ బై చెప్తూ వైసీపీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కుందూరు నాగార్జున రెడ్డి పార్టీ

2లో

## మైకుల సందడి కి మిగిలింది మరో ఐదు రోజులే

మొదటి పేజి తరువాయి

సర్వే చేశారా లేదా అనేది పక్కన పెడితే రైస్ సంస్థ నుండి మహా న్యూస్ విశ్లేషణ వరకు, ఇంటెలిజెన్సీ బ్యూరో నివేదికల వరకు మార్కాపురంలో ఎడ్జి వైసీపీకి ఉన్నదంటూ వస్తున్న వార్తలు టిడిపి వర్గాలను కలవరపెడుతున్న విషయం. అయితే రాష్ట్రంలో మాత్రం ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తుందనేది వారిని కాస్తా ఓదారుస్తున్న అంశం. మొత్తం మీద మార్కాపురం నియోజకవర్గంలోహెూరాహెూరీ ప్రచారానికి మరో ఐదు రోజుల్లో తెరపడనుంది. ఎన్నికల్లో ఎవరు గెలుస్తారు ఎవరు ఓడుతారు అనేది పక్కన పెడితే, ప్రచారంలో ఎవరు ఎంత నిఖార్స్ గా ఎంత నిజాయితీగా, ఎంత ప్రజాస్వామ్యయుతంగా వ్యవహరించారనేది ప్రజలు గమనిస్తున్నారనే విషయం అభ్యర్థులు గుర్తించాలి. అవి కూడా ఓట్లవర్షాన్ని కురిపిస్తాయనడంలో ఏమాత్రం సందేహం లేదు. ఐదు రోజుల అనంతరం ఆరవ రోజు అంటే ఈ నెల 12వ తేదీన వేసే వ్యూహరచన, ఎత్తులు పై ఎత్తులు,గెలుపుకు కీలకమైన అంశాలనే విషయాన్ని ఇరు పార్టీలనాయకులు గుర్తెరిగి నడుచుకోవాలనేది విశ్లేషకుల అభిప్రాయం.

## గిద్దలూరు వైసీపీలోకి కొనసాగుతున్న వలసల పర్వం

కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అలాగే మండలంలోని వెంకటాపురం కు చెందిన 50 ఎస్టి నాయకులు టిడిపిని వీడి వైఎస్ఆర్ సిపి లో చేరారు. పార్టీలో చేరిన వీరందరినీ గిద్దలూరు వైఎస్ఆర్సిపిఎమ్మెల్యే అభ్యర్థి కుందురు నాగార్జున రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈనెల 13 న జరిగే ఎన్నికల్లో మీరంతా ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు మండల పరిషత్ అధ్యక్షులు లక్ష్మీ వంశీధర్ రెడ్డి , ఎంపీటీసీ వెంకట మహాలక్ష్మి, రంగారెడ్డి, కాలువ సుబ్బారావు, బారెడ్డి శేఖర్ రెడ్డి, చక్కరి శ్రీనివాసరెడ్డి, మద్దిరాల రంగస్వామి, చింతల రమణ, ఓబురాయి, వెంకట నాయుడు, లక్ష్మణరావు , గ్రామంలోని ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కందుల ఆధ్వర్యంలో తెదేపా లో పలువురు చేరిక

మొదటి పేజి తరువాయి

అగ్ని న్యూస్,మార్కాపురం: ఎన్డీఏ కూటమి అభ్యర్థి కందుల నారాయణ రెడ్డి సమక్షంలో మార్కాపురం పట్టణంకు చెందిన పలువురు వైకాపా ను వీడి టీడీపీ లో చేరారు. వైకాపా జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు , ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకులు తడికమల్ల బాలసుబ్బారావు ( బాలుడు ) తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పట్టణంలోని 24 వ వార్డుకు చెందిన డీలర్ కె.వి నారాయణరెడ్డి, సింగ్, శ్రీను చౌదరి, జగన్మోహన్ రెడ్డి, కర్ర మల్లికార్జున రెడ్డి, వారి అనుచరులు తెలుగుదేశం పార్టీలో చేరారు.అదేవిధంగా మార్కాపురం మండలంలోని రాయవరం రైల్వే స్టేషన్ ప్రాంతమునకు చెందిన వల్లెపు భూమయ్య, వల్లెపు వెంకట్రావు,కుంచాల వెంకటేశ్వర్లు, ఉప్పు దుర్గ తదితరులు తెలుగుదేశం పార్టీలో చేరారు.




## ముగిసిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్



అగ్ని న్యూస్,గిద్దలూరు: పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ కొనసాగుతుందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి నాగజ్యోతి వెల్లడించారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ విజయవంతం చేసేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నామని ఎన్నికల రిటర్నింగ్ అధికారి నాగజ్యోతి తెలిపారు. సోమవారం తో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ ముగిసింది అని ఆమె తెలిపారు.

## 20 వైసీపీ కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరిక




అగ్ని న్యూస్,మార్కాపురం: మార్కాపురం మండలంలోని నాయుడు పల్లి ఎస్సీ పాలెం నుండి 20 కుటుంబాలు నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జ్ కందుల రామిరెడ్డి సమక్షంలో సోమవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో కోట్ల పౌల్ రాజు, తాంగిరాల మరియబాబు, కోట్ల యేసయ్య, కోట్ల చరణ్ తేజ,పరిసపోగు సుమన్, తంగిరాల సాల్మన్, కోట్ల కొండయ్య, కొమ్మసాని సాయికుమార్, కోట్ల కోటయ్య, తంగిరాల రవి, కోట్ల యాకోబు, దొండపాటి ఆవులయ్య, కోట్ల కోటేసు,పుప్పాల బాబు, కోట్ల దావీదు మొదలగు 20 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## కంభం లో ఉరుములు మెరుపులతో వర్షం



అగ్ని న్యూస్, కంభం: కంభంలో సోమవారం మధ్యాహ్నం ఒక్కసారిగా వాతావరణం చల్లబడి వర్షం కురిసింది. ఇటీవల కాలంలో ఉష్ణోగ్రతలు అధికంగా ఉండి ఎండలు మండిపోతున్న నేపథ్యంలో ఈ వర్షం వల్ల ప్రజలకు కొంతమేరకు ఉపశమనం లభించింది. ఉదయం నుంచి ఉక్కపోతతో అల్లాడిన ప్రజలు ఈదురు గాలులతో కూడిన వర్షం పడుతుండడంతో ఆనందం వ్యక్తం చేశారు. ఉరుములు, మెరుపులతో వర్షం పడుతుండటంతో పలు చోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగిందని స్థానిక ప్రజలు తెలిపారు.

## కంభం లో వైసీపీకి భారీ షాక్

### - ముత్తుముల సమక్షంలో తెదేపాలోకి కంభం మాజీ సర్పంచ్ స్టార్ బాషా



అగ్ని న్యూస్, కంభం : కంభం పట్టణంలో వైసీపీకి భారీ షాక్ తగిలింది. గిద్దలూరు ఎన్డీయే కూటమి అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డి సమక్షంలో కంభం పట్టణ మాజీ సర్పంచ్, ముస్లిం మైనార్టీ సీనియర్ నాయకులు స్టార్ బాషా వైసిపిని వీడి తెలుగు దేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి టిడిపి కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.కొన్నాళ్ల కిందట ఆయన తన అనుచర వర్గంతో వైకాపాలో చేరారు. అయితే ఆయన తిరిగి టిడిపిలో చేరడం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. ఏదేమైనప్పటికీ తెదేపా వర్గాలు మాత్రం ఆయన టీడీపీ పార్టీలోకి రావడం టిడిపికి ఎంతో ప్రయోజనం కలగవచ్చని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో కంభం పట్టణంలో గిద్దలూరు నియోజకవర్గ ఎన్డీయే కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న అశోక్ రెడ్డికి, ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాస రెడ్డికి అత్యధిక మెజార్టీ వచ్చేందుకు కృషి చేస్తామన్నారు.

## 25 వైసీపీ కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరిక



అగ్ని న్యూస్, కొనకనమిట్ల: మార్కాపురం నియోజకవర్గ ఎన్డీఏ కూటమి అభ్యర్థి కందుల నారాయణరెడ్డి సమక్షంలో కొనకనమిట్ల మండలంలోని కాట్రగుంట హరిజన పాలెం నకు చెందిన 25 ఎస్సీ కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో పెండం పెద్ద నాగేష్, పెండెం శ్రీను, పెండెం ఇంద్ర, అచ్చయ్య,పెండెం వెంకటేష్, పెండెం తిరుపతయ్య,కల్లు మహేష్, పెండం బ్రహ్మనాయుడు,పెండెం శ్రీను, పెండెం కొండయ్య, పెండెం నవీన్,పెండెం వెంకట తేజ,పెయిండం ఒక్కయ్య,పెండెం వెలుగొండయ్య, జలది వెంకటేష్, జల్ది చిన గురవయ్య,జల్ది వివేక్,జల్ది ఏసురత్నం, జల్ది దానయ్య, జల్ది బాబు, పెండెం కొండయ్య, జల్ది లక్ష్మయ్య, జల్ది బాల రావు తదితర 25 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు.

## టీడీపీ ఎన్నికల ప్రచారం లో పంచాయతీ కార్యదర్శి



అగ్ని న్యూస్, మార్కాపురం: పెద్దారవీడు మండలం కంభంపాడు పంచాయతీ కార్యదర్శి తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు టీడీపీ ఎన్నికల ప్రచారం లో పాల్గొనడం వివాదాస్పదం అయింది. ఇతని స్వగ్రామం మార్కాపురం మండలం రాయవరం గ్రామంలో నివాసం ఉంటున్నాడు. ఇటీవల టీడీపీ యువనేతలు కందుల విఘ్నేష్ రెడ్డి,కందుల రోహిత్ రెడ్డి లతో కలసి ప్రచారం చేయడం పట్ల విమర్శలు వినిపిస్తున్నాయి. వాలంటీర్లు రాజీనామా చేసి ప్రచారం లో పాల్గొంటుంటే, పంచాయతీ కార్యదర్శి హోదాలో ఉన్న వ్యక్తి ఇలా బహిరంగంగా తిరగడం విమర్శలకు దారితీసింది.

## అన్నా విజయం కోసం ప్రచారం

### - నమూనా బ్యాలెట్ ల పంపిణీ



అగ్ని న్యూస్, మార్కాపురం: పట్టణంలోని 24 , 25 బ్లాక్ ల లో బ్యాలెట్ నమూనాను వార్డులో పంపిణీ చేసి బ్యాలెట్ లో ఉన్న 1వ నెంబర్ కు ఓటును అన్న రాంబాబుకు వేసి గెలిపించాలని వైకాపా నాయకులు ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. వైసిపి కౌన్సిలర్లు చాట కొండ చంద్ర ,బుసెట్టి నాగేశ్వరావు, నాయకులు తాళ్లపల్లి ప్రసాదు ,పానుగంటి మురళి, పెసల జనార్దన్ ,మోదాల శీను ,బీసావాసు ,కాళ్ళా ఆదిలతో పాటు కార్యకర్తలు, అభిమానులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే only soft copy

# 22 వ వార్డులో ఇంటింటికి మన కందుల ఎన్నికల ప్రచారం



అగ్ని న్యూస్,మార్కాపురం: మార్కాపురం పట్టణంలోని 22 వ వార్డులో ఇంటింటికి మన కందుల ఎన్నికల ప్రచారం మార్కాపురం నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి కందుల నారాయణ రెడ్డి సతీమణి కందుల వసంత లక్ష్మి, జనసేన మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ ఇమ్మడి కాశీనాధ్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు ప్రతి ఇంటికి వెళ్లి తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి కందుల నారాయణ రెడ్డిని, ఒంగోలు పార్లమెంట్ కూటమి ఉమ్మడి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు,జనసేన నాయకులు, బిజెపి నాయకులు, తెలుగు మహిళలు, 22 వ వార్డు నాయకులు మహిళలు పాల్గొన్నారు.

## మాగుంట - ఎరిక్షన్ బాబు రోడ్ షో కు భారీ స్పందన

### - కనీవినీ ఎరుగని రీతిలో పాల్గొన్న టీడీపీ కూటమి శ్రేణులు



అగ్ని న్యూస్,పుల్లలచెరువు: ఒంగోలు పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాస్ రెడ్డి ,యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు సోమవారం మండల కేంద్రము పుల్లలచెరువు లో నిర్వహించిన రోడ్ షోకు భారీ స్పందన లభించింది. మండలంలోని మల్లాపాలెం, పాత చెరువు తండా, వెంకటరెడ్డి పల్లి, రాచకొండ, ఉమ్మడివరం గ్రామాలలో భారీ రోడ్ షో నిర్వహించారు. గ్రామాలలో ప్రజలు ,మహిళలు భారీ ఎత్తున పాల్గొని హారతులు, పూల వర్షంతో మాగుంట శ్రీనివాస్ రెడ్డికి ,ఎరిక్షన్ బాబుకు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే ఎరిక్షన్ బాబు, ఎంపీ మాగుంట అని నినాదాలు చేశారు. ప్రజల స్పందన చూస్తుంటే ఇప్పుడే విజయం సాధించి విజయోత్సవ ర్యాలీ చేసినట్లు ఉందని ఎరిక్షన్ బాబు తెలిపారు. మే 13 న జరగబోయే ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎంపీగా మాగుంట శ్రీనివాస్ రెడ్డిని, ఎమ్మెల్యేగా ఎరిక్షన్ బాబు ని, ముఖ్యమంత్రిగా చంద్రబాబుని గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. ఈ భారీ రోడ్ షో లో గ్రామాల ప్రజలు టిడిపి, జనసేన, బీజేపీ నాయకులు కార్యకర్తలు మహిళలు వేలాదిగా పాల్గొన్నారు.

# రైతుల క్షేమమే వైయస్ జగన్మోహన్ రెడ్డి లక్ష్యం



- వైయస్సార్ రైతు భరోసా పథకము కింద ప్రతి రైతుకు లబ్ధి
- మీ కుటుంబంలో మంచి జరిగిందా లేదా అని ఒక్కసారి గుండెల మీద చేయి వేసుకొని ఆలోచించండి
- కె పి సోదరి పద్మావతి

అగ్ని న్యూస్, గిద్దలూరు: రైతుల క్షేమమే వైయస్ జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని అందులో భాగంగానే వైఎస్సార్ రైతు భరోసా పథకము కింద ప్రతి రైతుకు లబ్ధి ఒక్కొక్కరికి రూ. 67,500 రూపాయల సాయం అందజేయడం జరిగిందని మీ గ్రామంలో లబ్ధి పొందని రైతు ఎవరైనా ఉన్నారా అని మీకుటుంబంలో మంచి జరిగిందా లేదా అని ఒక్కసారి గుండెల మీద చేయి వేసుకొని ఆలోచించాలని కే పి సోదరి పద్మావతి తెలిపారు. మండలంలోని అనుములవీడు గ్రామంలో సోమవారం సర్పంచ్ సిరిగిరి రమేష్, ఎంపీటీసీ యేలం రాజేశ్వరి, వైస్ సర్పంచ్ దూదిపల్లి రాజేశ్వరి ఆధ్వర్యంలో గిద్దలూరు వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డి సోదరి పద్మావతి ఘనంగా పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కె పి సోదరి పద్మావతి మాట్లాడుతూ పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా ముఖ్యమంత్రి వై. ఎస్. జగన్మోహన్ రెడ్డి ప్రజలకు నవరత్నాల సంక్షేమ పథకాలు అందించారని, అందులో భాగంగానే జూన్ లో వైఎస్ఆర్ రైతు భరోసా పథకాన్ని ప్రవేశపెట్టారని ఆర్థిక పరిస్థితి సహకరించకపోయినా ఇచ్చిన హామీకంటే రూ. 17,500 ఎక్కువగా ప్రతి రైతుకూ సాయం అందించి సీఎం జగన్ రైతన్నల పట్ల తనకున్న చిత్తశుద్ధిని చాటుకున్నారన్నారు. భూ విస్తీర్ణంతో ముడిపెట్టకుండా చివరికి 5 సెంట్ల భూమి ఉన్న రైతుకు సైతం రూ. 13,500 చొప్పున ఏటా పెట్టుబడి సాయం అందించిన ఘనత కేవలం సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి మాత్రమే సాధ్యమయ్యింది అని, గత ప్రభుత్వం సంపూర్ణ రైతు రుణ మాఫీ చేస్తామని చెప్పి అరకొర చేసి రైతులను బలితీసుకుందని అన్నారు. జగనన్న పాలనలో రైతు ఆత్మహత్యలు కనుచూపుమేరలో కూడా కనిపించడం కానీ వినిపించడం కానీ లేదని అందుకు జగనన్నపాలనే నిదర్శనమన్నారు. జగనన్నకు మి ఆశీస్సులు ఉండాలని,అంతేకాకుండా జగనన్న సంక్షేమ పథకాల ద్వారా లబ్ది పొందిన ప్రతి ఒక్కరు,గిద్దలూరు నియోజకవర్గం, రాచర్ల మండలం, గ్రామ అభివృద్ధి,ప్రజల అభివృద్ధి కోసం, మంచి ఆరోగ్యం,సంక్షేమం కోసం జగనన్నను మరో సారి గెలిపించాలని, అంతేకాకుండా జగనన్న బలపరిచిన గిద్దలూరు ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డికి, ఎంపి అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మి ఆశీస్సులు తెలియజేయాలని గ్రామ ప్రజలను, నాయకులను,కార్యకర్తలను,అభిమానులను కోరారు. అనంతరం గ్రామంలోని ప్రతి గడప - గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని వివరించి ఐదేళ్ళ పాలనలో అందించిన సంక్షేమ పథకాల కరపత్రాలను సోదరి పద్మావతి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# 6 వ వార్డులో ఎన్నికల ప్రచారం

అగ్ని న్యూస్, పొదిలి:పట్టణం లోని 6 వ వార్డ్ లో ఇంటింటికి మన కందుల ఎన్నికల ప్రచారం మాగుంట రాఘవరెడ్డి సతీమణి మాగుంట చందనా రెడ్డి, మార్కాపురం నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి కందుల నారాయణ రెడ్డి సోదరి యేరువా లక్ష్మి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా వారు ప్రతి ఇంటికి వెళ్లి తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి కందుల నారాయణ రెడ్డిని, ఒంగోలు పార్లమెంట్ కూటమి ఉమ్మడి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పొదిలి పట్టణ తెలుగుదేశం నాయకులు, 9 వ వార్డ్ తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# ఫ్యాను గుర్తు పై ఓటు వేసి గెలిపించండి



## - నాగార్జున రెడ్డి సతీమణి కుందూరు కల్పనారెడ్డి

అగ్ని న్యూస్,కొమరోలు: మండలం లోని అల్లినగరం పంచాయతీలోని అల్లినగరం, యర్రగుంట్ల,తిమ్మారెడ్డి,వట్టివేపవనిపల్లె, గ్రామంలో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం గిద్దలూరు నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డి సతీమణి కల్పనా రెడ్డి గ్రామాల్లో ఇంటింటికి తిరిగి వైసీపీ మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు.మే 13న జరిగే ఎన్నికల్లో గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయుచున్న నాగార్జున రెడ్డికి, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయుచున్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి ప్రతి ఒక్కరూ ఫ్యాను గర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి సారె వెంకట నాయుడు,ఎంపీపీ కామూరి అమూల్య,వైస్ ఎంపీపీ షేక్ నన్ను, వైస్ సర్పంచ్ పోతుగంటి మాబు,ఎంపిటిసిలు కామురి శ్రీనివాస్ రెడ్డి,జాజం వెంకట రమణ,నగదాసరి తిరుపతిరాజు,వైసీపీ నాయకులు బంగారు విశ్వరూపం,గోల్కొండ సుబాన్,గోల్కొండ చందుబాషా,నాయబ్ రసూల్,గాపూర్, కానగరి రామలింగయ్య,మేకల.నాగేంద్ర, కానగరి. చిన్న శివయ్య,నారు.పొలయ్య,నారు.వెంకటేశ్వర్లు, కానగరి. శ్రీనివాసులు,కానగరి. శివయ్య,కాకర్ల.నగూర్ పోతుగంటి.పెద్ద కాశిం,చెరుకూరి.కృష్టయ్య, వలి, కనగారి.నారు.శేషయ్య, లింగయ్య,జాజం. పోతులురయ్య, బసయ్య, దాసరి.లక్ష్మీ నరసయ్య,దాసరి. భాస్కర్,వై.ఓబులేసు,చలపతి, శ్రీనివాసులు, జగనన్న యూత్, మహిళ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# జగనన్ననూ మళ్లీ సీఎం చేసుకునేలా ప్రతి ఒక్కరూ మద్దతు తెలపాలి



అగ్ని న్యూస్,గిద్దలూరు: జగనన్ననూ మళ్లీ సీఎం చేసుకునేలా ప్రతి ఒక్కరూ మద్దతు తెలపాలని మాజీ సర్పంచ్, వైసీపీ నాయకులు బాదం గోపాల్ తెలిపారు. వైసీపీ ఇంచార్జి, ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ కొమరోలు మండలం తాటిచెర్ల గ్రామంలో మాజీ సర్పంచ్ వైసీపీ నాయకులు బాదం గోపాల్ ఆధ్వర్యంలో అలెగ్జాండర్ నాయకత్వంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బాదం గోపాల్ మాట్లాడుతూ చంద్రబాబు ఇచ్చిన మేనిఫెస్టోను ప్రజలు కూడా నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు.కులాలు, మతాలు అనే తేడా లేకుండా సంక్షేమ పథకాలను అందించి పేదల మోములో చిరునవ్వులు పూయించిన జగనన్నను రానున్న ఎన్నికల్లో మళ్లీ ఆశీర్వదించాలన్నారు.మీ పిల్లల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలంటే పేదలందరికి మంచి జరగాలంటే,జగనన్నను మళ్లీ సీఎం చేసుకుందామన్నారు.




## కార్యాలయాల్లో శుభ్రత కరువు



అగ్ని న్యూస్,గిద్దలూరు: అధికారులకు ఎన్నికల విధులలో పడి కార్యాలయం పరిశుభ్రతను మరిచిపోయారని ప్రజలు విమర్శిస్తున్నారు. స్థానిక తహసీల్దార్ వారి కార్యాలయ ఆవరణలో అన్నం తిన్న విస్తరాకులు,చెత్త వేయడంతో మురికి వనంగా మారి తహసీల్దార్ వారి కార్యాలయం ఎదురుగా దుర్గంధ భరితమైన వాసనతో తట్టుకోలేక ఇబ్బంది పడుతున్నామని ప్రజలు వాపోతున్నారు. ఈ విషయాన్ని అధికారులు గమనించి కార్యాలయ ఆవరణలో పరిశుభ్రతను పెంపొందించేందుకు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# గొట్లగట్టు లో ఇంటింటికి మన కందుల




అగ్ని న్యూస్,కొనకనమిట్ల: మండలంలోని గొటగట్టు గ్రామం లో ఇంటింటికి మన కందుల ప్రజాగళం మార్కాపురం నియోజకవర్గ ఎన్డీఏ కూటమి అభ్యర్థి కందుల నారాయణ రెడ్డి కుమార్తె కందుల నందిని రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా వారు ప్రతి ఇంటికి వెళ్లి తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి కందుల నారాయణ రెడ్డి ని, ఒంగోలు పార్లమెంట్ కూటమి ఉమ్మడి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డి ని గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కొనకనమిట్ల మండల తెలుగుదేశం నాయకులు, గొట్లగట్టు గ్రామ తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.



# దరిమడుగు లో రసవత్తరంగా రాజకీయం

## - మూడు గ్రూపులుగా ప్రచారం







అగ్ని న్యూస్, మార్కాపురం:మార్కాపురం మండలం దరిమడుగు  రాజకీయాలు రసవత్తరంగా మారుతున్నాయి.గ్రామానికి చెందిన ముగ్గురు నేతలు వేరు వేరుగా రానున్న సార్వత్రిక ఎన్నికలు దృష్టిలో ఉంచుకొని ప్రచారం నిర్వహించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున మాజీ జడ్పీటీసీ జవ్వాజి రంగారెడ్డి తన అనుచరులతో ప్రచారం మమ్మురంగానిర్వహిస్తున్నారు .అదే పార్టీకి చెందిన గ్రామ సర్పంచ్ బట్టగిరి గోపాల్ రెడ్డి తన అనుచరులతో గ్రామంలో తిరుగుతూప్రచారం నిర్వహిస్తున్నారు. వీరిద్దరూ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా వెంకట రాంబాబు, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి నిఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని  కోరుచున్నారు.అలాగే అదే గ్రామానికి చెందిన టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు జవ్వాజి  రామానుజుల రెడ్డి తన అనుచరులతో సోమవారం ప్రచారం  నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా కందుల నారాయణరెడ్డిని, ఎంపీ అభ్యర్థిగా మాగుంట శ్రీనివాస్ రెడ్డిని గెలిపించాలని ప్రార్థించారు. ఈ ముగ్గురు నేతలు ఆ గ్రామంలో ఏ పార్టీకి మెజార్టీ తెస్తారనేది వేచి చూడాలి మరి.

# అర్ధవీడు మండలం లో టీడీపీకి భారీ షాక్



అగ్ని న్యూస్, కంభం:  అర్ధవీడు మండలం మొహిద్దిన్ పురం గ్రామంలో గోళ్ళ శంకరయ్య, షేక్ మహమ్మద్ హుస్సేన్ ఆద్వర్యంలో సుమారు 50 కుటుంబాలు టీడీపీని వీడి వైసీపీలో చేరాయి, వీరిని వైసిపి పార్టీలోకి గిద్దలూరు నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి  కుందూరు నాగార్జున రెడ్డి సోదరుడు కుందూరు కృష్ణ మోహన్ రెడ్డి సాదరంగా ఆహ్వానించారు.రేపు జరగబోయే ఎన్నికల్లో  నాగార్జున రెడ్డి గెలుపు కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్ధవీడు మండల వైఎస్సార్సీపీ నాయకులు, మొహిద్దిన్ పురం గ్రామ వైఎస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు.

